




## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామికి ప్రత్యేక పూజలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 08:**శివ్వంపేట మండల కేంద్రంలోని సికిందలాపూర్ గ్రామ శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ,పూజారి విద్యాకర్ చారి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచే కాకుండా హైదరాబాద్ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్,జూనియర్ సహాయకులు నరసింహారెడ్డితో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నరసింహా స్వామి భక్తులు పాల్గొన్నారు.





5లో

తెలంగాణ లో రెండవ అతి పెద్ద పుణ్యక్షేత్ర మైన ఏడుపాయల వనదుర్గామాత మహా శివరాత్రి పర్వదినానికి ఏర్పాట్లు అదిరేలా ఉంటాయని యుద్ధ ప్రాతిపదికన సామాన్య భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖల ద్వారా చేపడుతున్న ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో ఏడుపాయల జాతర ఏర్పాట్లు, పనుల ప్రగతిని, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు,త్రాగునీటి సౌకర్యార్థం ఇంట్రా గ్రిడ్ సంపు , భక్తులు స్థానాలు ఆచరించే దగ్గర, బార్కేడింగ్ , తాత్కాలిక మరుగుదొడ్లు సౌకర్యాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.



# ఏడుపాయల వనదుర్గమ్మ దర్శన భాగ్యంతో సామాన్య భక్తుడు పునీతులు కావాలి

# మనకు తోచిన సహాయం చేద్దాం ఒక ప్రాణాన్ని నిలబెడుదాం



5లో

**ఆసుపత్రి చికిత్స ఖర్చులకై రోగికి 2లక్షల ఆర్థిక సహాయం.**

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.**

**టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.**

మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామానికి చెందిన మొడుసు మహేందర్(34)15 రోజుల నుండి హిమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ (హెచ్.ఎల్. హెచ్) అనే వ్యాధి తో దాదాపు 15 రోజుల నుండి నలగాండ్ల సిటిజన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఇతనికి చికిత్స పూర్తి కావడానికి 30 లక్షల వరకు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు.తన భర్త బతకడానికి 30 లక్షలు అవసరం డాక్టర్ లు తెలిపారు. సంపాదించి దాచుకున్న 6 లక్షల రూపాయలు 3రోజుల్లోనే ఆసుపత్రి ఖర్చు అయ్యాయి. వీరికి ముగ్గురు కూతుర్లు రెక్కడితేనే దొక్కడే పేద కుటుంబం దయచేసి తమకు తోచిన సహాయం చేసి తన భర్త ప్రాణాలు కాపాడలని ఆర్థిక సహాయం కొరకు పసిపిల్లలతో సహా కుటుంబం వేచి చూస్తుంది.





## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

### 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎండి ముస్తఫా

జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ ) మున్సిపల్ పట్టణ పరిధిలోని వార్డ్ నెంబర్ 25 గల కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా ప్రతి ఇంటి ఇంటింటికి భార్య అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి నోచుకోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఆదివారం జహీరాబాద్ మున్సిపాలిటీ 25 వార్డులో ప్రచారంలో మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ అని పార్టీకి అతీతం కాకుండా ప్రతి పేదవాడికి గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించింది అన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చింది కాంగ్రెస్, మహిళలకు యజమానురాలుగా ఎత్తి దిద్దడమే సంవత్సరాలలో అభివృద్ధి కానీ రెండేళ్ల అభివృద్ధి చేసింది కాంగ్రెస్ సామాజిక వర్గానికి మెయిల్ చేయడమే లక్ష్యంగా ఎంచుకుందన్నారు. అధికారం లో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కౌన్సిలర్ 25 వ వార్డు అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా ని గెలిపించమని కోరారు. కాలనీవాసుల సమస్య పరిష్కరిస్తూ పథకాలు అందించే విధంగా చూసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాయకులు మహిళలు పాల్గొని అభ్యర్థి ముస్తాబాద్ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## వరిగంతంలో వైద్యశిబిరం విజయవంతం

కొల్చారం, ఫిబ్రవరి 8, (ప్రజాజ్యోతి) కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఆదివారం గ్రామ సర్పంచ్ పుట్లవెల్ల యోహన్ మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ లు ప్రారంభించారు. మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రెండు మూడు నెలలకు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాలని తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల యోహన్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఏదైనా వైద్య పరంగా సమస్య ఉన్నట్లయితే యశోద హాస్పిటల్ (సికింద్రాబాద్) యజమాన్యంతో మాట్లాడి అవసరమైన మేరకు ఆపరేషన్ చేయించడానికి తమ వంతుగా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల యోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో యశోదహాస్పిటల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# బస్సులో ఒరిజినల్ సర్టిఫికెట్లు మర్చిపోయిన యువతి

### ఆచూకీ తెలిపిన వారికి 5 వేల నగదు బహుమతి

### సంగారెడ్డి - మెదక్ రూట్ బస్సులో ఘటన

నర్సాపూర్/హత్నూర (ప్రజాజ్యోతి) సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన ఓ యువతి తన ఉజ్వల భవిష్యత్తుకు ఆధారమైన ఒరిజినల్ సర్టిఫికెట్లను బస్సులో మర్చిపోయి ప్రస్తుతం ఆందోళనలో ఉంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. పల్పనూరుకు చెందిన జుర్ల రాణి ఈనెల 5వ తేదీన సంగారెడ్డి నుంచి ఎమ్మెన్నార్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. తన వద్ద ఉన్న పదవ తరగతి షార్ట్ మరియు లాంగ్ మెమోలు, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం షార్ట్ మరియు లాంగ్ మెమోలను బస్సులోని ప్రయాణికుల డ్యాష్ బోర్డులో ఉంచారు. ఎమ్మెన్నార్ క్రాస్ రోడ్ రాగానే హడావిడిగా దిగే క్రమంలో ఆ సర్టిఫికెట్ల ఫైలును అక్కడే మర్చిపోయారు.





**రూ. 5,000 నగదు బహుమతి**

గత మూడు రోజులుగా బస్సు డిపోల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితురాలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒకవేళ ఎవరికైనా ఈ ఒరిజినల్ సర్టిఫికెట్లు లభిస్తే, మానవత్వంతో వెంటనే 88975 70338, 8074044314 ఈ నంబర్లకు సమాచారం అందించాలని ఆమె కోరారు. ఆచూకీ తెలిపిన వారికి కృతజ్ఞతగా 5,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.

## కౌడిపల్లిలో ఘనంగా శివ స్వాముల జ్యోతిర్మడి మహోత్సవం

కౌడిపల్లి ప్రజాజ్యోతి ఫిబ్రవరి8

కౌడిపల్లి శ్రీ అభయ రామాలయం శివ సన్నిధానంలో శివ స్వాములు గురుస్వామి పొన్నం మనోహర్ గౌడ్ సారథ్యంలో 41 రోజుల దీక్ష మాలాధారణ తీసుకొని శివనామ స్మరణతో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం శ్రీశైలం మల్లికార్జున జ్యోతి స్వరూపలికి జ్యోతిర్మడిని కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారికి జ్యోతిర్ముడిలో పంచామృతాలు అభిషేకానికి చేయుటకుతోపాడు స్వామివారికి మహ నైవేద్యం సమర్పించడానికి జ్యోతిర్మడిలో బియ్యం దక్షిణ కొబ్బరికాయలతో జ్యోతిర్మడిని తలపై ధరించి శివనామ స్మరణతో శ్రీశైలానికి బయలుదేరారు కౌడిపల్లి శ్రీ అభయ రామాలయ శివ సన్నిధానం నుండి 23 మంది శివ స్వాములు పాంపల్లి గురు స్వామి రామస్వామి కౌడిపల్లి గురుస్వామి మనోహర్ స్వామి ఉప్పులింగాపూర్



గురుస్వామి రఘురాముల చేత ఇరుములను బట్టి శివ స్వాములకు శిరోషణ ధరింప చేశారు ఇట్టి కార్యక్రమం కౌడిపల్లి కేతకి భ్రమరాంబ ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు బంధుమిత్రులతో పాటు భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు మెదక్ సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మండల ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ జ్యోతిర్మడి కార్యక్రమానికి హాజరై శివ స్వాములతో ఆశీర్వాదాన్ని పొందారు జ్యోతిర్ముడి కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు శివ స్వాములకు ఆర్ఎంపి వైద్యులు దుర్గేష్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు శ్రీ అభయ రామాలయ సన్నిధాన శివ డాక్టర్ సత్యం శివ టిఆర్ఎస్ నాయకులు పోల నవీన్ కౌడిపల్లి వార్డు సభ్యులు సందీప్ కుమార్ రెడ్డి మాధవి మహేష్ దేవులపల్లి గ్రామ ఉపసర్పంచ్ మంగళపర్తి శ్రీకాంత్ మహమ్మద్ నగర్ సొసైటీ సీఈవో దుర్గయ్య గౌడ్ ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్ శ్రీకాంత్ గౌడ్ కౌడిపల్లి ఏరియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం మనోహర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి అశోక్ గుప్తా నాయకులు భిక్షపతి గుప్తా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నడవడానికి వాహనాలు రావడానికి ఇరుకు గా ఉన్న రహదారిని వెడల్పు చేయించిన కల్హే ర్. సర్పంచ్ కోడి గంగారాం...

కల్హే ర్. 8.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కల్హే ర్ కేంద్రమైన కల్హే ర్ లోని అంజా గౌడ్ పండరి గౌడ్ ఇంటి వెనకాల నుంచి వెళ్లే రహదారి ఎక్కువగా ఇరుకుగా మారడం వలన మనుషులు నడవడానికి గాని ఏ ఇతర వాహనాలు రావడానికి గాని మార్గం పూర్తిగా ఇరుకాటం గా మారడం వలన పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానిక వీధికి చెందిన అంజా గౌడ్ విన్నపము చేయడం. తషణ అమలు చేయడం.నూతన కల్హే ర్. కోడి గంగారాం సర్పంచ్ కోడి గంగారం ఆధ్వర్యంలో రహదారి వెడల్పు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ఉపసర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ వార్డ్ మెంబర్ అల్లం ఈశ్వర్. జనార్దన్ గౌడ్. స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ పండరి గౌడ్ మరియు మాదాస్ చంద్రకళ టచింటూ ఊ వీధికి చెందిన ప్రముఖ పెద్దల ఆధ్వర్యంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనివలన వీధికీ చెందిన వారు చాలా హర్షం వ్యక్తం చేశారు గత కొన్ని సంవత్సరాల నుంచి పడుతున్న కష్టాలు దూరమయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు స్థానిక సర్పంచ్ కు. మరియు యువ వార్డు మెంబెర్స్ కు ధన్యవాదాలు తెలిపారు.





## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం. 60 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వాహన. లైన్స్ క్లబ్ ప్రతినిధి సాయి సంగమేశ్వర్

కల్హే ర్. 8. ఫిబ్రవరి ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం బీబీపేట గ్రామంలో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. ఖేడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు శిబిరంలో స్థానికులకు కంప్యూటర్ ద్వారా 60 మంది కంటి పరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గీత, సాయి రోహిత్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాయి సంగమేశ్వర్, కార్య దర్శి మల్లేశం, చంద్రశేఖర్ ఆచార్య కంటి పరీక్ష కొరకు స్థానిక గ్రామం బీబీపేట్. పోచపూర్.ఖజాపూర్ ఫతేపూర్ తదితర గ్రామాల నుంచి పరీక్ష చేయించడానికి కంటి పరీక్ష చేయించుకోవడానికి కంటికి సంబంధించిన వ్యాధిగ్రస్తులు రావడం మంచి శుభప్రణామమని. వారికి కంటి శుక్లాలు కంటి యొక్క బాధ్యతల పై అవగాహన నిర్వహించడం జరిగింది.

## ఉపందుకున్న సులోచన కృష్ణ ప్రచారం 21వ వార్డు లో స్పందిస్తున్న ఓటర్లు



మెదక్ టౌన్( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 8 21వ వార్డులో ధర్మ గల్ల సులోచన కృష్ణ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆదివారం ఇంటింటి ప్రచారం చేసుకుంటూ ఓటర్లను ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.కాలనీల్లో సమావేశాలు, యువతతో ప్రత్యేక భేటీలు నిర్వహిస్తూ ప్రజలకు తన కార్యాచరణను వివరిస్తున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని మాట ఇచ్చారు.బి ఆర్ ఎస్ కార్యకర్తలు అజగర్ అల్లీ, బండ నరేందర్, మహిళలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న గండి స్వప్న కుమార్ యాదవ్

## ఖాజీపల్లి 6వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచారం జోరు



పటాన్‌చెరు, ప్రజాజ్యోతి: గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజీపల్లి 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండి స్వప్న కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి వార్డు సమస్యలు తెలుసుకుంటూ, గెలుపొందిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఆమెకు ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతుంది. గ్రామంలో ఉదయం నుంచే కార్యకర్తలతో కలిసి పర్యటిస్తున్న స్వప్న కుమార్ యాదవ్, డ్రైనేజ్ సమస్యలు, తాగునీటి కొరత, వీధిదీపాల సమస్య, రహదారి మరమ్మతులు వంటి అంశాలను ప్రాధాన్యంగా గుర్తిస్తున్నారు. “ఎన్నికల్లో గెలిస్తే ముందుగా వార్డు అభివృద్ధిపై దృష్టి సారిస్తానని. ప్రజల సమస్యలే నా సమస్యలు” అంటూ ఆమె ఓటర్లకు భరోసా కల్పిస్తున్నారు. మహిళలు, యువతతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా పలుచోట్ల చిన్న సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజల నుంచి వచ్చిన సూచనలను స్వీకరిస్తూ న్నారు, బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తనకు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. “స్వార్థం లేకుండా సేవ చేయడమే నా లక్ష్యం. అధికారంలోకి వచ్చిన తర్వాత అందుబాటులో ఉంటాను” అని స్వప్న కుమార్ యాదవ్ తెలిపారు.

అభ్యర్థి ప్రచారానికి స్థానిక మహిళలు, యువకులు,ఆసక్తి చూపుతున్నారని కార్యకర్తలు చెబుతున్నారు. ప్రతీ ఇంటి వద్ద ఆగి సమస్యలు విని, వెంటనే పరిష్కార మార్గాలను సూచించడం ప్రజలను ఆకట్టుకుంటోందని వారు పేర్కొంటున్నారు గతంలో పట్టించుకోని సమస్యలను ఈసారి తప్పకుండా పరిష్కరించాలనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోందని తెలిపారు.

ఖాజీపల్లి 6వ వార్డులో అభివృద్ధి, పారదర్శకత, అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని ప్రజలు భావిస్తున్న ఈ సమయంలో, గండి స్వప్న కుమార్ యాదవ్ ప్రచారం వేగంగా కొనసాగుతోంది. ఎన్నికల రోజు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె మరోసారి విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు.

# మెదక్‌లో గులాబీ జోరు

## కాంగ్రెస్ సర్కార్‌తో విసుగెత్తిన జనం.. మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్.



మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 08: పోరాడి సాధించుకున్న తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలని జనం కోరుకుంటు న్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం . పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 16, 17, 18,19 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు టేకు శంకర్ ,బట్టి లలిత జగపతి, అవారి రాజశేఖర్, గొల్ల బోయిన సునీల్ లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన జనం సారూ..కారు.. సర్కారే మళ్లీ రావాలని కోరుకుంటు న్నారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీఆర్ఎస్‌ను ఓడించి తప్పు చేశామని జనం భావిస్తున్నారన్నారు. అబద్ధాలకు బ్రాండ్ అం బాసిడర్‌గా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, ఆసరా పింఛన్లు, రూ.4వేలు, రైతు భరోసా రూ.15వేలు, కేసీఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు ఎగ్గొట్టారని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తూ మమ్మల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మెదక్ మున్సిపాలిటీని అభివృద్ధి చేశానని వివరించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును గ్రహించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విషయాన్ని గ్రహించే ప్రజలపై వత్తిడి తెస్తూ, బెదిరిస్తున్నారన్నారు. ఈ ప్రచారంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వార్డ్ ఇన్చార్జులు, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బొట్టు పెట్టి చెపుతున్నాం ఓటేసి గెలిపిస్తాం

## నాయిని యశోద ప్రసాద్ లకు ఘన స్వాగతం

మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 08: ఇంటింట ప్రచారానికి వెళ్లిన అభ్యర్థి నాయిని యశోద ప్రసాద్ కు మహిళలు, వార్డు పెద్దలు బొట్టు పెట్టి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.మెదక్ పట్టణం లోని 14 వ వార్డు అభ్యర్థి ఆదివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి కి బొట్టు పెట్టి ఒట్టేసి చెప్పారు. కమలం గుర్తు కు ఓటేసి గెలిపిస్తామని మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు సామాన్యులకు సైతం చేరుతున్నాయన్నారు. మెదక్ ఎంపీ రఘు నందన్ రావు సహకారం తొ 14 వ వార్డు ను సుందర నందనంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రచారంలో సన్నీ, సాయిబాబా, కిరణ్, విక్కీ భరత్, దుర్గ ,బిసా రాజు, సంపత్, మని, దిక్షిత్, శివ తదితరులు ఉన్నారు.



## శివ్వంపేటలో నూతన 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 08: మేజర్ గ్రామపంచాయతీ అయినా శివ్వంపేట మండల కేంద్రంలో కరెంట్ వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ దృష్టికి వచ్చింది.ఈ సమస్యను ఆయన సంబంధిత ఎలక్ట్రిసిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా,ఏఈ నరేందర్ రెడ్డి,లైన్మెన్ సురేష్ వెంటనే స్పందించి పాత 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి 160 కేవీ సామర్థ్యం గల నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సత్వర చర్యలు తీసుకున్న ఎలక్ట్రిసిటీ అధికారులకు,సిబ్బందికి స్థానిక సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొవ్వూరి యాదగిరి,షేర్‌పల్లి నరేష్,కామల్యగారి మల్లేశ్వరి--నర్సింలు, తాజా మాజీ వార్డు సభ్యుడు కొవ్వూరి వెంకటేష్,కమలయ్య గారి లక్ష్మీనారాయణ,సాయి,జోగిని నవీన్, బిస్కుందు ఆంజనేయులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుర పోరులో జోరుగా గాయత్రి ఇంటింటి ప్రచారం

### అభివృద్ధి చేసుకుందాం15వ వార్డు అభ్యర్థి అరెళ్ల గాయత్రి మల్లికార్జున్ గౌడ్

మెదక్ టౌన్ ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 8 : ఓటేసి గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి చేసుకుందామని 15వ వార్డు అభ్యర్థి అరెళ్ల గాయత్రి తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. ఆదివారం వార్డులోని ప్రతి కాలనీ, వీధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మెదక్ పట్టణానికి ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలనుండి వార్డుకు పట్టణానికి చేసిందేమిలేదని పేర్కొన్నారు.



# హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్






జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోహీర్, జహీరాబాద్ లో మాజి మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారితే.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కళ్లకు మాత్రం గంతల మయంగా మారింది. గల్లీల్లో వీధి దీపాలు మార్చడం లేదు గానీ రేవంత్ రెడ్డి భాష మాత్రం వీధి రౌడీలా తయారైంది. ఒక ముఖ్య మంత్రి ఉండాల్సిన పద్ధతి ఇదేనా? ఇంత వెకిలిగా ప్రవర్తించడాన్ని మీరు మెచ్చు కుంటున్నారా ? ౹ి కాంగ్రెస్ దద్దమ్మ పాలనలో కేసీఆర్ కష్టపడి కట్టిన మిషన్ భగీరథను కనీసం నడిపే తెలివి కూడా లేకపోయింది. రేవంత్ రెడ్డి వచ్చాక దోమల నివారణకు ఫాగింగ్ లేదు గానీ.. పాలనలో అంతా ఫ్రాడింగ్ నడుస్తోంది. గల్లీల్లో మురుగు నీరు పారుతుంటే.. ముఖ్యమంత్రి నోటి నుంచి అంతకంటే దారుణమైన మురికి మాటలు వస్తున్నాయి. రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు స్కీంలు బంద్ అయ్యాయి,. కాంగ్రెస్ నాయకులకు స్కాంలు మాత్రం ఫుల్లుగా నడుస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదు.. గొప్పగాచెప్పుకోవడానికి ఒక్క పని లేదు. అందుకే కేసీఆర్ మీద విషం చిమ్మే మాటలు మాట్లాడు తున్నాడు. ఆయన పాలనలో పిచ్చితనమే తప్ప పచ్చదనం ఎక్కడా లేదు. తండ్రి వయస్సు ఉన్న కేసీఆర్ ని పట్టుకొని, కనీస గౌరవం, నీతి లేకుండా మాట్లాడు తున్నాడు. కేటీఆర్ కు ఇంగ్లీష్ వచ్చని తిడతాడు, నా పొడుగును చూసి నన్ను తిడతాడు. అసలు ముఖ్యమంత్రి అంటే ఇలాగేనా ఉండేది ? ౹ి అతి నీచమైన బూతులు మాట్లాడిన ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించు కున్నాడు. చరిత్రలో ఎవరైనా నిలవాలి కానీ.. ఇలా రేవంత్ రెడ్డిలా చరిత్రహీనుడిగా మిగిలి పోకూడదు.౹ి రేవంత్ రెడ్డికి మున్సిపల్ శాఖ కూడా ఉంది. కానీ ఆయన నోరు కచ్రా ఆయన చూస్తున్న మున్సిపాలిటీల్లోనూ అంతా కచ్రానే. ౹ి కేసీఆర్ రాష్ట్రాన్ని తెచ్చి, అభివృద్ధి చేసి చూపించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా ఎన్నో పథకాలు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ వచ్చాక అవన్నీ బంద్ అయ్యాయి. జహీరాబాద్ అభివృద్ధి కోసం గతంలో రూ.200 కోట్లు ఖర్చు చేశాం. బాగారెడ్డి పై ఓవర్ వేయించాం, గల్లీ గల్లీలో రోడ్లు వేయించాం. నేను మంత్రిగా ఉన్నప్పుడు పనుల నాణ్యత చూడటానికి సైకిల్ మీద తిరిగిన రోజులు ఉన్నాయి. కాంగ్రెస్ వచ్చాక జహీరాబాద్ లో ఎక్కడి గొంగలి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఒక్క పని కూడా చేయలేదు. తులం బంగారం ఏమైంది అని అడిగితే రేవంత్ రెడ్డి నోరు మెదపడు. మహిళలకు ఇస్తానన్న రూ. 2500 మహాలక్ష్మి ఏమైంది అంటే మాట్లాడడు. ప్రశ్నిస్తే మాకు నోటీసులు ఇస్తున్నాడు. నాకు నోటీసులు ఇస్తేనో, నా మీద కేసులు పెడితేనో పేదోళ్ల కడుపులు నిండుతాయా ? మీరు వంద నోటీసులు ఇచ్చినా భయపడేది లేదు. మహాలక్ష్మి పైసలు వచ్చే దాకా మీ వెంట పడుతూనే ఉంటాం. కేటీఆర్ ను తిట్టే బదులు.. రోడ్ల మీద ఉన్న గుంతలు పూడ్చు. ఈ ఎన్నికల్లో ఓటు అనే కొరడాతో ప్రజలు రేవంత్ రెడ్డికి వాతలు పెట్టాలి. నా పొడుగు గురించి, కేటీఆర్ ఇంగ్లీష్ గురించి మాట్లాడే రేవంత్ రెడ్డికి.. ఇంగ్లీష్ రాదు, పాలన రాదు. కేసీఆర్ గారిని చూసి పాలన ఎలా చేయాలో నేర్చుకో. ౹ి మైనార్టీల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనార్టీకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ నిలదీస్తేనే.. దిగివచ్చి అజారుద్దీన్ కు ఇప్పుడు మంత్రి పదవి ఇచ్చారు.

బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ.. మేము నియత్ ఉన్న వాళ్లం. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క హిందూ-ముస్లిం గొడవ జరగలేదు. ౹ి తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ కామ్.. బీఆర్ఎస్ కా నామ్. కానీ ఎంఐఎం పార్టీ మహారాష్ట్రలో బీజేపీతో అంటకాగుతోంది. అక్కడ ఏకంగా మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను బీజేపీతో పంచుకుంది. అక్కడ బీజేపీతో కలిసి పని చేస్తూ.. జహీరాబాద్ లో లౌకికవాదం గురించి మాట్లాడితే ఎలా నమ్ముతాం ? ౹ి రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ ప్రజలను మోసం చేశారు. ౹ి బాండ్ పేపర్ రాసిచ్చి కూడా రెండున్నరేళ్లలో హామీలు అమలు చేయని వాళ్లు.. ఇప్పుడు మళ్లీ కొత్త బాండ్ పేపర్లు రాసిస్తామంటే ఎవరు నమ్ముతారు ? అది అంతా బూటకం. కొత్త పథకాలు ఇవ్వకపోగా ఉన్న పథకాలన్నీ బంద్ పెట్టారు. ౹ి సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయి. జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎగిరేది గులాబీ జెండానే. జహీరాబాద్ లో జరిగిన అభివృద్ధి కేసీఆర్ వల్లే సాధ్యమైంది. అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేయాలి.

# పుర పోరులో పాటలతో హోరేత్తిస్తున్న ఇంటింటి ప్రచారం

### 14వ వార్డు అభ్యర్థి జక్కుల రమాదేవి లక్ష్మణ్



మెదక్ టౌన్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 8: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 14వ వార్డు అభ్యర్థి జక్కుల రమాదేవి లక్ష్మణ్ తన ప్రచారాన్ని పాటల రూపకంగా విస్తృత ప్రచారం చేశారు. ఆదివారం వార్డులోని ప్రతి వీధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం లో మెదక్ పట్టణానికి ఎంతో అభివృద్ధి జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలనుండి వార్డు కానీ పట్టణనికి చేసిందేమి లేదని ప్రశ్నించారు. ఏ విజయ్ కుమార్, సాప పాపయ్య, ఎన్ యాదగిరి, కార సావిత్రి, జె సుజాత, ఒగ్గు బీరమ్మ. కుమార్ తదితర మహిళలు ఉన్నారు.



## ఏడుపాయల వనదుర్గమ్మ

## దర్శన భాగ్యంతో సామాన్య భక్తుడు

# పునీతులు కావాలి

## జాతరలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని,

## ఏడుపాయల జాతరలో ముమ్మర ఏర్పాట్లు

## పనుల ప్రగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) 08 ఫిబ్రవరి :ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర సమయం దగ్గర పడుతున్నందున పనుల్లో వేగం పెంచి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని . ఫిబ్రవరి 15 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయలలో జరిగే అతి పెద్దజాతరకు లక్షలాది మంది భక్తులు తరలి రానున్నందున అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు జాతరలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి చెత్తా చెదారం తరలించేందుకు గ్రామ పంచాయతీ వాహనాలను ఉపయోగించుకోవాలన్నారు. త్రాగునీటికి సంబంధించి నల్లా/ట్యాప్ బిగించి ట్రయల్ రన్ నిర్వహించి సిద్ధంగా ఉంచాలన్నారు. జాతర పరిసర ప్రాంతాలతో పాటు నదీపరీవాహక ప్రాంతాల ఇరుపక్కల ఎస్ఈడీ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జాతర గడువు సమీపిస్తున్న తరుణంలో ఆయా శాఖల ద్వారా చేపడుతున్న సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సకల సౌకర్యాలతో ప్రతి సామాన్య భక్తుడు వనదుర్గ అమ్మవారి దర్శన భాగ్యంతో పునీతులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, రోడ్ల భవనాల శాఖ ఈ.ఈ వేణు, ఇంట్రా గ్రిడ్ నాగభూషణం, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ కుమార్, పంచాయతీరాజ్, ఈ. ఈ నరసింహ చారి, సంబంధిత ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



# బిఆర్ఎస్ కు ఓటేస్తే మోరీలో వేసినట్లే

### కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

### పదేళ్లలో బిఆర్ఎస్ మెదక్ కు చేసిందేమి లేదు

### మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్





మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 08: అధికార కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మెదక్ పట్టణంలోని 6,11,27వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కొడకంటి హరిత నర్సింగ్ రావు, నస్రిన్ సమీయొద్దీన్, ఐతారం లలిత ల తరపున ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ళు మెదక్ ను పాలించిన బిఆర్ఎస్ నేతలు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బిఆర్ఎస్ కు ఓటేస్తే మోరీలో వేసినట్లేనన్నారు.ప్రజా పాలన ప్రభుత్వానికి అన్ని ప్రాంతాలు సమానమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ లో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ మినహా ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ చిల్లరగాళ్లకు టికెట్లు ఇచ్చిందని ఆరోపించా రు.తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల కు,ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చికి సీఎం ను ఎప్పుడైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే కాగానే సీఎం రేవంత్ రెడ్డి ని మెదక్ కు తెచ్చి ఏడుపాయల అభివృద్ధి కి రూ 30కోట్లు, చర్చి అభివృద్ధి కి రూ 30కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధి నిమిత్తం ఇటీవల రూ 83కోట్లు వచ్చాయన్నారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లో మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కి వందలాదికోట్లు కేటాయించినట్లు తెలిపారు.అభివృద్ధి ని కాంక్షించే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హరిత నర్సింగ్ రావ్, నస్రిన్ బేగం, అయితారం లలిత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాదర్ తదితరులు ఉన్నారు.

# మనకు తోచిన సహాయం చేద్దాం ఒక ప్రాణాన్ని నిలబెడుదాం





కొండాపూర్ ప్రజా జ్యోతి విషయం తెలిసిన 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు జగ్గారెడ్డి ఈ చికిత్స కొరకు తన వంతు వైద్య ఖర్చుల కొరకు ఆర్థికంగా 2 లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు శనివారం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఇచ్చారు.గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అలాగే గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం అందరూ కలిసి రోగి యొక్క కుటుంబానికి ఆదివారం గ్రామ సర్పంచ్ సి. రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు రెండు లక్షల నగదు వైద్య ఖర్చుల కొరకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రామచందర్, ఉపాధ్యక్షులు బి మల్లేశం, యువజన అధ్యక్షులు నరేందర్, ఉప సర్పంచ్ శివశంకర్, వార్డు సభ్యులు నరసమ్మ బుచ్చయ్య, రామ గౌడ్, నాయకులు రాములు, యాదయ్య, బందయ్య, రఫీ, పరమయ్య, సాయి కుమార్ లు పాల్గొన్నారు.

**తన భర్తకు ఆర్థిక సహాయం కొరకు భార్య ఆవేదన**

తన భర్త బతకడానికి 30 లక్షలు అవసరం డాక్టర్ లు తెలిపారు. వారు సంపాదించి దాచుకున్న 6 లక్షల రూపాయలు 3రోజుల్లోనే ఆసుపత్రి ఖర్చు అయ్యాయి.వీరికి ముగ్గురు కూతుర్లు రెక్కడితేనే దొక్కడే పేద కుటుంబం దయచేసి తమకు తోచిన సహాయం చేసి తన భర్త ప్రాణాలు కాపాడలని ఆర్థిక సహాయం కొరకు పసిపిల్లలతో సహా కుటుంబం వేచి చూస్తుంది.

**మనకు తోచిన సహాయం చేద్దాం.ఫోన్ పే నెంబర్ 9666131489 పక్కనే వున్నా స్కానర్ కు స్కాన్ చేసి పంపుదాం ఒక ప్రాణాన్ని నిలబెడుదాం. ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న........... శేఖర్ ప్రజా జ్యోతి కొండాపూర్ రిపోర్టర్.**